అడల్ట్స్ ఓన్లీ!

# పతివ్రత

**- హెచ్.వి.మోహనకృష్ణ**

నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించ కూడదు. అలిసి సొలిసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!



సాయంత్రం ఐదు గంటలు దాటి పది నిమిషాలుకావస్తోంది. సికింద్రాబాద్, స్వప్న లోక్ కాంప్లెక్స్ మెట్లు దిగి స్కూటర్‌స్టాండ్ వైపు నడుస్తున్నరామ చంద్రమూర్తి కాళ్ళకి సడన్ బ్రేక్ పడ్డట్టు ఆగిపోయాడు.


స్టాండ్‌కి కొంచెం ఇవతలగా నిల్చొని వున్న ఆమెని అంతకుముందు ఎక్కడో చూసినట్టు అనిపించింది. ఒక్క క్షణం ఆలోచించాడు.

అప్పుడు గుర్తొచ్చింది; ఆమె పేరు సావిత్రి. తన ఇంటి పక్క ఇంట్లో వుంటున్న గోపీకృష్ణ ఇంటికి రెండు, మూడుసార్లు వచ్చింది. ఆమె అందం అసాధారణమైంది. సాధారణంగా ఆడవాళ్ళు ఒక్కొక్కళ్ళు ఒక్కోచోట సెక్సప్పీల్ కలిగి వుంటారు, కానీ శరీరంలో ప్రతి చోటా సెక్సీగా వుండేవాళ్ళు బహు అరుదు. ఆ కోవకి చెందిన ప్రౌఢయువ్వని ఆమె.


రామచంద్రమూర్తికి ఎందుకో మొదటిసారి చూసినపుడే ఆమె ఒకలాటి మనిషనిపించింది. గోపీకృష్ణతో ఆమె చనువుగా పగలబడి నవ్వుతూ మాట్లాడుతుంటే, కిటికీలోంచి చూసిన తనకి ఎబ్బెట్టుగా తోచేది. గోపీకృష్ణ భార్య అరుంధతి మాత్రం అదేమీ పట్టనట్టు వుండేది. తరువాత తన భార్య అనసూయ సేకరించిన వివరాలని బట్టి ఆమె గోపీకృష్ణ కాలేజ్ ఫ్రెండ్ అనీ, ఈ మధ్యనే ఈ వూరు వచ్చిందనీ తెలిసింది. అంతేకాదు ఆమె భర్త ఏడాది క్రితమే ఏదో యాక్సిడెంట్‌లో పోయాడని, ఆమెకో మూడేళ్ళ కొడుకు కూడా వున్నాడని తెలిసింది. మనిషి మాత్రం ఎక్కడా పిల్లాడి తల్లిలా మాత్రం కనిపించదు. కళ్ళెం పట్టి స్వారీ చేసే పంచకల్యాణి గుర్రంలా వుంటుంది.

ఇప్పుడు ఆమె నుంచున్న భంగిమని బట్టి ఎవరికోసమో, ఎదురుచూస్తున్నట్టుగా వుంది. ఆ అనుమానం రాగానే రామచంద్రమూర్తి చప్పున పక్కనేవున్న రెడీమేడ్ షాప్‌లోకి వెళ్ళి ఆమెని అబ్జర్వ్ చేయసాగాడు. ఐదు నిమిషాల్లో అతని అనుమానం నిజమైంది. స్కూటర్ మీద ఓ వ్యక్తి వచ్చి ఆమె పక్కనే ఆగాడు. అతని కోసమే ఎదురు చూస్తున్నట్టు ఆమె మొహం విప్పారింది. ఐనా ఏదో టెన్షన్ ఆమెలో కన్పిస్తోంది. బహుశా తమనెవరన్నా చూస్తారనేమో, వెంటనే అతని వెనక కూర్చుంది.

స్కూటర్ ముందుకు కదిలాక చూశాడు రామచంద్రమూర్తి ఆ వచ్చిన వ్యక్తిని, అతడు గోపీకృష్ణ! ఇట్లాంటి గ్రంథమేదో వాళ్ళిద్దరి మధ్య వుండి వుంటుందని ముందే ఊహించడం వల్ల రామచంద్రమూర్తికి పెద్దగా ఆశ్చర్యమనిపించలేదు. గోపీకృష్ణ ఆఫీస్ పేరడైజ్ దగ్గర్లో వున్నదని తెలుసు. బహుశా ఈ టైంకి ఇక్కడ కలుసుకుందామని ముందే ప్లాన్ వేసుకుని వచ్చినట్టుంది ఇద్దరూ. ఆఫీస్‌కి ఆమె వస్తే రిస్క్ అని ఈ స్పాట్ ఎన్నుకుని వుంటారు. వాళ్ళెక్కడికి వెడుతున్నారో అన్న క్యూరియాసిటీతో గబగబా రామచంద్రమూర్తి కూడా తన స్కూటర్ స్టార్ట్ చేసి వాళ్ళని ఫాలో అయ్యాడు. గోపీకృష్ణ తనని గుర్తుపట్టకుండా కొంచెం వెనగ్గావుండి వాళ్ళని



గమనిస్తున్నాడు రామచంద్రమూర్తి. బహుశా ఏ సినిమా ప్రోగ్రామో వేసుకుని వుంటారు. లేదా ఇంకా ఎడ్వాన్సయి పోయి వుంటే ఏ హోటల్ రూంకో వెళ్ళినా ఆశ్చర్యం లేదు. సాధారణంగా ఇలాంటి వికారాలన్నీ పెళ్ళయిన ఏడేళ్ళ తరువాత ప్రారంభమవుతాయంటారు. కానీ, ఇలా ఏడాదికే మొదలెట్టినవాణ్ణి చూడడం ఇదే మొదలు. వీళ్ళ సంగతి తెలీని గోపీకృష్ణ భార్య మొగుడి కోసం మంచి వంట ప్రిపేర్ చేస్తూనే, ప్రహారీ గోడ దగ్గర తన భార్య అనసూయతో కబుర్లు చెబుతూనే వుంటుందిప్పుడు.




కుడివైపునకు తిరిగి హనుమాన్‌పేట వైపు వెళ్ళసాగింది. అంటే ఇంటికి కాదన్న మాట. ఏ ఫ్రెండ్ రూమో అరేంజ్ చేసుకున్నాడల్లే వుంది!

హనుమాన్ పేటలో ఒకటి రెండు సందులు తిరిగి ఓ ఇంటి ముందు ఆగింది గోపీకృష్ణ స్కూటర్. సందు మొదట్లోనే రామచంద్రమూర్తి ఆగిపోయి, పక్కనే వున్న పాన్‌షాప్‌లోకి వెళ్ళి సిగరెట్ అడుగుతూ వాళ్ళనే పరిశీలిస్తున్నాడు. సావిత్రి గేటు తీసుకుని లోపలికి వెళ్ళింది, గోపీకృష్ణ ఆమెని అనుసరించాడు.

ఆమె గుర్తుకు రాగానే రామచంద్రమూర్తికి ఎందుకో జాలి వేసింది. అరుంధతి తనతో ఎప్పుడు మాట్లాడినా 'అన్నయ్యగారూ' అంటూ పిలుస్తుంది. నిజంగా ఆమె అన్నయ్యే తన స్థానంలో వుండివుంటే చెల్లెలు సంసారం బాగుచేసుకొని వుండేవాడు కదా, అనుకున్నాడు.

ఇంతలో గోపీకృష్ణ స్కూటర్ స్లో అయి ఆగడం గమనించి చప్పున తను కూడా ఆగిపోయాడు. గోపీకృష్ణ ఆ పక్కనే వున్న మెడికల్ షాపులోకి వెళ్ళాడు. సావిత్రి స్టాండ్ వేసిన స్కూటర్ పక్కనే నుంచుంది. మొహం చూస్తే ఎంత నంగనాచిలా వుందో. పెళ్ళయిన పరాయి మొగవాడితో పబ్లిగ్గా తిరగడానికి ఎంత ధైర్యం కావాలి. ఈ మహాపట్నంలో ఏ మూల ఏం జరుగుతోందో ఎవరు చూడొచ్చార్లే అన్న ధీమా కాబోలు. వాళ్ళ దురదృష్టం కొద్దీ తన కళ్ళబడ్డారు.

గోపీకృష్ణ బైటికి రావడం గమనించి, కర్చీఫ్‌తో తన మొహం చాటుచేసుకున్నాడు రామచంద్రమూర్తి. వాళ్ళ స్కూటర్ ముందుకు కదిలాక తను కూడా గబగబా ఆ షాపులోకి వెళ్ళాడు. కౌంటర్ కొంచెం రష్‌గా వుంది. మందులు తీసిస్తున్న కుర్రాడిని లోగొంతుకలో అడిగాడు రామచంద్రమూర్తి.

“ఇప్పుడు వచ్చి వెళ్ళిన మనిషి ఏం కొన్నాడు?”

“మీ కెందుకు?”

“అతను మావాడే, నాక్కూడా అదే కావాలి. పేరు గుర్తుకు రావడం లేదు.”

దుకాణం వాడు మారు మాట్లాడకుండా రాక్‌లోంచి తీసి చేతిలో పెట్టాడు. అది ఒక కండోమ్స్ పేకెట్. దాన్నక్కడే పడేసి షాపువాడు ముసి ముసిగా నవ్వుతున్నా పట్టించుకోకుండా బైటికి వచ్చి స్కూటర్ని ముందుకు దూకించాడు రామచంద్రమూర్తి.

ఆలోచనల్లో వుండగానే వాళ్ళ స్కూటర్ సఫిల్‌గూడా రైల్వే క్రాసింగ్ నించి

రామచంద్రమూర్తి సిగరెట్ వెలిగించుకుంటూ పాన్‌షాప్‌వాడిని మాటల్లోకి దింపాడు. ఇతను తప్ప వేరే కస్టమర్లు లేకపోవడంతో తొందరగానే ఇద్దరూ కావల్సిన సబ్జెక్ట్‌లోకి వచ్చేశారు.

“మొగుడూ పెళ్ళాలంటే అలావుండాలయ్యా, చక్కగా చిలకాగోరింకల్లా వున్నారు” వాళ్ళని ఉద్దేశిస్తూ కావాలనే అన్నాడు రామచంద్రమూర్తి.

“అరే, అడు దాని మొగుడు కాదన్నా, కట్టుకున్నోడెప్పుడో బాల్చీ తన్నేసిండంట” అతనికి తెలీని విషయం చెప్తున్నట్టుగా అన్నాడు వాడు.

“ఛా..మరి అతనెవరు స్కూటర్ మీద అంత క్లోజ్‌గా కూర్చున్నారిద్దరూ”
ఇంకాస్త అమాయకంగా అడిగాడు రామచంద్రమూర్తి.

“అరే, ఇయ్యాల్రేపు మొగుడే గావాల్నా, దునియాగెట్లుంది..”?
గీతోపదేశం చేస్తున్న శ్రీకృష్ణుడిలా చెప్పాడు పాన్‌షాప్ వాడు.

“మరి అంత పెద్దింట్లో ఆమె ఒక్కత్తే వుంటోందా?”

“లేదన్నా, ముందువైపు రూంలో అద్దెకుంటుంది. ఇంటి ఓనరోళ్ళు ఊరెళ్ళిండ్రు. అందుకే ఇంత బేఫికర్ ఇంటికి తెచ్చుకుందాడ్ని.”

గాలి బాగా పెరిగి ఇసక సుళ్ళుగా తిరుగుతూ పైకి లేస్తోంది. ఇక అక్కడ వుండి తెలుసుకునే విషయాలేవీ లేవని, ఇంటికి పోదామని ఇవతలకి వచ్చేశాడు రామచంద్రమూర్తి.

★★★

ఆరోజు ఆదివారం కావడంతో భోజనాలు అయ్యేసరికే మధ్యాహ్నం ఒంటిగంట ఐంది. భుక్తాయాసంతో మంచం మీద నడుంవాల్చిన అనసూయకి ఓ పట్టాన నిద్ర పట్టడం లేదు.

క్రితం రాత్రి భర్తచెప్పిన విషయం ఆమెని స్థిమితంగా పడుకోనీయడం లేదు. పొద్దున్నే పెరట్లో గోపీకృష్ణ కనపడితే మేకవన్నె పులి జ్ఞాపకం వచ్చింది. పైకి అమాయకంగా కనబడుతూ ఎలా వ్యవహారం నడుపుతున్నాడో. పాపం అరుంధతిని చూస్తే గుండె తరుక్కుపోతోంది. పిచ్చిపిల్ల ఎంతగుడ్డిగా అతన్ని నమ్మి సేవలు చేస్తోంది. ఆలోచిస్తూనే తలతిప్పి భర్తవైపు చూసింది. వెల్లకిలా పడుకొని వక్కపొడి నములుతూ ఏదో వారపత్రిక చదువుతున్నాడు రామచంద్రమూర్తి. పిల్లలిద్దరూ పదింటికే క్రికెట్ ఆడడానికి వెళ్ళిపోయారు. దొడ్లో పనిమనిషి అప్పుడే వచ్చినట్టుంది, గిన్నెలు తోముతున్న చప్పుళ్ళు వినబడుతున్నాయి.

అనసూయ లేచి ఉతకాల్సిన బట్టలు తీసి ఆమెకిస్తుండగా వినిపించింది పక్క ఇంటి గేటు తీస్తున్న శబ్దం. గబగబా వెళ్ళి తొంగి చూసింది. గోపీకృష్ణ స్కూటర్ మీద బైటికి వెడుతున్నాడు. అరుంధతితో ఏకాంతంగా మాట్లాడడానికి అంతకన్నా మంచి అవకాశం దొరకదు. కడుపులోది కక్కేస్తేగానీ తనకారోజు నిద్రపట్టదు.

**A జోక్స్**

**రాత్రి ఒక్కరేనా?**

“గీతా! నేను ఇవ్వాళ రాత్రికి కూడా ఇంటికి రాలేను. ఆఫీసులో పనుంది” అంటూ వరుసగా మూడో రోజు కూడా ఇంటికి ఫోన్ చేశాడు రవి.
“సరేగానీ, రాత్రి మధ్యలో రారు కదా?” అంటూ అడిగింది గీత.
అంతే! అరగంటలో ఇంట్లో వున్నాడు రవి.
–తిరుమలరాజు రఘువర్మ (దేవపల్లి)

భోగారావు, అతని భార్యకి ఒకేసారి ఆరోగ్యం దెబ్బతింది. పొద్దునే హాస్పటలికి వెళ్లారిద్దరూ. డాక్టర్ ఇద్దర్నీ పూర్తిగా పరీక్షించి చెప్పాడు– “మీరు కొన్ని రోజులు సంసార సుఖానికి దూరంగా వుండాలి”. వెంటనే భోగారావు భార్య “ఆయనొక్కరే వుంటే సరిపోతుందా, లేక నేను కూడా వుండాలా?” అని అడిగింది.
–చందూ వంశీ (నంద్యాల)

★★★

**అనసూయ లోపలికి వెళ్ళి భర్తతో చెప్పింది,**

''నేనలా కాసేపు అరుంధతీ వాళ్ళిం టికి వెళ్ళొస్తాను, తలుపేసుకోండి''

ఆ-సరికి నిద్రలోకి జారబోతున్న అతను అలాగే అని బద్ధకంగా లేచాడు.

విషయం ఎలా ప్రారంభించాలా అని ఆలోచిస్తూ పక్క ఇంట్లోకి అడుగు పెట్టింది అనసూయ. హాల్లో సోఫాలో ఒక్కత్తే కూర్చుని టీవీ చూస్తున్న అరుంధతి ఆమెని చూడగానే నవ్వుతూ ఆహ్వానించింది.

''తమ్ముడుగారు లేరా?'' తెలీనట్లు అడిగింది అనసూయ.

''లేరండీ, ఇప్పుడే ఎవరో ఫ్రెండ్‌ని కలవాలని వెళ్ళారు'' చెప్పిందామె. కేబుల్ టీవీలో సతీసావిత్రి సినిమా వస్తోంది.

''కొంతమందిని చూస్తే ఎందుకో మనవాళ్ళు అనిపిస్తుంది. వాళ్ళకేదైనా అన్యాయం జరుగుతుంటే చూస్తూ వూరుకోలేం. నీ విషయంలో నా పని అలాగే వుందమ్మాయ్''

ఆవిడేదో ముఖ్యమైన విషయం చెప్పడానికి పనిగట్టుకుని వచ్చిందని అర్థమైంది అరుంధతికి. టీవీ సౌండ్ తగ్గించి వచ్చి కూర్చుంటూ,

''ఇప్పుడు చెప్పండి, మీరు ఏం చెప్పాలనుకుంటున్నారో''

బరువుగా ఊపిరి తీసుకుని చెప్పడం మొదలుపెట్టింది అనసూయ. రాత్రి నిద్రపోయేముందు తన మొగుడు ఎంత ఉత్కంఠ భరితంగా చెప్పాడో, అంతకన్నా ఎక్కువ రసవత్తరంగా పూసగుచ్చినట్లు ఏదీ వదలకుండా అంతా చెప్పింది.

చివరగా, ''అసలా పిల్ల వాలకం మొదటిసారి చూసినపుడే మీ అన్నయ్యగారికి నచ్చలేదు. ఎంత చిన్నప్పటి స్నేహితురాలు ఐతే మాత్రం పరాయి మొగవాడితో అలా రాసుకుపూసుకు తిరుగుతారా? మొదట్లోనే నువ్వు దీన్ని కంట్రోల్ చేసి వుంటే ఇవ్వాళ ఈ పరిస్థితి ఎదురైవుండేది కాదుకదా!''అంది.

''ఏ పరిస్థితి!'' కూల్‌గా అడిగింది అరుంధతి.

''అదే...నిన్న సాయంత్రం సావిత్రి రూంలో వాళ్ళిద్దరూ గడపడం''

''గడపడం అంటే?''

''అంటే, వాళ్ళిద్దరూ శారీరకంగా కలవడం''

''వాళ్ళ మధ్య ఆ సంబంధం వుందని మీరెలా చెప్పగలుగుతున్నారు? మీ ఆయనేమన్నా తలుపు కన్నంలోంచి చూశారా? లేక మంచం కింద దాక్కున్నారా?''

''వయసులోవున్న ఓ ఆడదీ, మొగాడూ గదిలో దూరి తలుపేసుకుంటే అర్థం అదికాక మరేమిటి?''

అప్పుడు అరిచింది అరుంధతి.

''కాదని నేను ఖచ్చితంగా చెప్పగలను. ఎందుకంటే అప్పుడు నేను కూడా ఆ గదిలోనే వున్నాను కాబట్టి.''

అదిరిపడిన అనసూయ ఆశ్చర్యం నించి తేరుకోకముందే మళ్ళీ చెప్పిందామె.

''మనుషులు బుర్రలో బూజు పెట్టుకుని ఆలోచిస్తే ఎంత నికృష్టంగా ఆలోచించగలరో మిమ్మల్ని చూస్తే తెలుస్తుంది. పాపం మీవారు అంత కష్టపడీ తప్పుడు డిటెక్షన్ చేశారు. అసలు జరిగిందేమిటో నేను చెప్తా వినండి.

ఇంతకాలం భర్త ఆలోచనలతో కుమిలిపోయిన సావిత్రి ఇప్పుడిప్పుడే మామూలు మనిషి ఔతోంది. ఆర్థికంగా తన కాళ్ళమీద తను నిలబడ్డం కోసం ఉద్యోగ ప్రయత్నాలు గూడా చేస్తోంది. నిన్న ఓ మంచి కంపెనీలో జరిగే ఇంటర్వ్యూకి ఆమె వెళ్ళాల్సి వుంది. కానీ, అప్పటికి రెండ్రోజులు నించి ఆమె కొడుక్కి జ్వరంగా వుంటోంది. ఇంట్లో ఎవరూ లేరు. ఆ పరిస్థితిలో నన్ను సాయమడిగింది. జ్వరం పిల్లాడిని బయటికి కదల్చడం ఇష్టంలేక, తన రూంకి నేనే వెళ్ళి వాడికి తోడుగా వున్నాను. ఇంటర్వ్యూ అయిపోయాక సావిత్రిని ఆ దగ్గర్లో వున్న స్వప్నలోక్ కాంప్లెక్స్ వద్ద వెయిట్ చెయ్యమని, ఐదింటికి గోపీకృష్ణ ఆఫీస్ నించి వస్తూ ఆమెని పికప్ చేసుకుంటారని ముందే అనుకున్నాము. అలాగే జరిగింది కూడా.

**దొడ్లో పనిమనిషి అప్పుడే వచ్చినట్లుంది, గిన్నెలు తోముతున్న చప్పుళ్ళువినబడుతున్నాయి. అనసూయ లేచి ఉతకాల్సిన బట్టలు తీసి ఆమెకిస్తుండగా వినిపించింది పక్క ఇంటి గేటు తీస్తున్న శబ్దం. గబగబా వెళ్ళి తొంగి చూసింది.**

కానీ మీవారు ముందే ఓ తప్పుడు అభిప్రాయాన్ని మనసులో ఏర్పరుచుకుని వాళ్ళని వెంబడించడం వల్ల అన్నీ ఆ యాంగిల్లోనే కనిపించాయి. ఇంటి దగ్గర జ్వరంతో వున్న కొడుకు గురించిన ఆదుర్దా ఆమె మొహంలో మీ ఆయనకి మరోలా కనిపించింది. దారిలో పిల్లాడికి మందులు కొంటే, ఆ వెనకే మీవారు వెళ్ళి అడిగిన తీరుకి, ఆ షాపువాడికి ఆయన్ని ఆటపట్టించాలని అన్పించినట్టుంది..కండోమ్స్ పేకెట్ చేతిలో పెట్టాడు. భర్తపోయి ఒంటరిగా బతుకుతున్న ఆడదాని గురించి ఎవడో పాన్‌షాపువాడు చవకబారు వాగుడు వాగితే, అది నమ్మేయడమేనా. ఎవరికి గాలికి ఇసక లోపలికి వస్తోందని మూసిన తలుపులూ కిటికీ రెక్కలూ కూడా ఆయన అనుమానానికి ఆజ్యం పోశాయి!

మీ వారు వెళ్ళిపోకుండా మరికొంచెం సేపు అక్కడే వుండివుంటే పావుగంట తరువాత బైటికి వచ్చిన మమ్మల్ని చూసివుండేవారు.

అదృష్టవశాత్తు నాకు నిజం తెల్సు కాబట్టి సరిపోయింది. లేకపోతే మీ పొరపాట్లకి ఓ నిండు సంసారంలో చిచ్చు రేగినా ఆశ్చర్యం లేదు.'' నిర్మొహమాటంగా దులిపేసింది అరుంధతి.

అప్పటికే అనసూయ మొహం తెల్లగా పాలిపోయింది. ఇక అక్కడ వుండలేక ఆమెకి 'సారీ' చెప్పి ఇంటికి వచ్చేసింది.

గేటు తీసుకు లోపలికి వచ్చిన అనసూయ, ఇంకా పనిమనిషి చెప్పులు అక్కడే కనిపించడంతో, ఇంతసేపు ఏం చేస్తోందా అని పెరట్లోకి నడిచింది. అక్కడ సగం ఉతికిన బట్టలు కనిపించాయి. పనిమనిషి జాడలేదు. తిరిగి వస్తుంటే తమ బెడ్‌రూం లోంచి చిన్నగా మాటలు వినిపించి ఆగి చెవులు రిక్కించింది.

''అబ్బ..చంపేత్తన్నారు. ఇక చాలు వొదిలి పెట్టండి.''

''ఏది వొదిలి, ఏది పెట్టమంటావ్?''

''మీ కన్నీ పరాసికాలే, అవతల బట్టలుతకడం పూర్తికాలా..అమ్మగారొచ్చేత్తారేమో!''

''దాని బొంద, అదిప్పుడే ఎక్కడొచ్చింది. కబుర్లు చెప్పడానికి వెళితే గంటకి కానీ ఇల్లు గుర్తుకు రాదు దానికి.''

అనసూయకి కాళ్ళకింద భూమి కదిలినట్టయింది. కాలు కాలిన పిల్లిలా మళ్ళీ ముందు వైపునకు వచ్చి కాలింగ్‌బెల్ నొక్కింది.

రెండు నిమిషాల తరువాత నిద్రకళ్ళతో తూలిపోతూ రామచంద్రమూర్తి తలుపు తీశాడు. దొడ్లో పనిమనిషి చెమటలు కక్కుతూ బట్టలు ఉతుకుతోంది. అనసూయ కూడా ఏమీ ఎరగనట్లు కాఫీ కలపడానికి వంటింట్లోకి వెళ్ళిపోయింది.

ఎందుకంటే, ప్రస్తుతం సమస్య తన మెడకి చుట్టుకోనున్న పాము లాంటిది. తెలివిగా వదిలించుకోవాలి. అరిచి అల్లరి చేస్తే తన సంసారం గుట్టు కూడా బైటపడుతుంది. నిదానంగా ఏ దొంగతనమో అంటగట్టి పనిమనిషిని మాన్పించేస్తే ఈ సమస్య పరిష్కారమైపోతుంది. ఈ మాత్రం దానికి మొగుడితో తగవుపడటం దేనికి? ఓ వేశ్యపై మనసుపడ్డ భర్త కోరిక తీర్చడానికి ఆ వేశ్యకే ఊడిగం చేసిన మహాపతివ్రత పేరు పెట్టుకున్న తను, ఆమాత్రం పాతివ్రత్యం చూపకపోతే ఎలా?...అంటూ తనని తాను సర్దిచెప్పుకుని, కాఫీ తాగడానికి..దొంగ నిద్రపోతున్న భర్తని నిద్రలేపుతోంది అనసూయ!

★